క్లుప్తంగా

బగలాముఖీ ఆలయంలో విశేష పూజలు



అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. బగలాముఖీ ఉపాసకుడు, వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



టేక్మాల్(మెదక్): తంప్లూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కును అందిస్తున్న జెడ్పీటీసీ సరోజ

టేక్మాల్(మెదక్): మండలంలోని తంప్లూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో మంగళవారం జెడ్పీటీసీ సరోజ దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కల్యాణలక్ష్మీ చెక్కులను అందించారు. ఇందులో ఎంపీడీఓ రియాజొద్దీన్, సర్పంచ్ సంగయ్య, నాయకులు రవిబాబు, నాగయ్య, భూమయ్య, నారాయణ, మల్లేశం తదితరులు ఉన్నారు. మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో తహసీల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో సర్పంచ్ సత్యం, నాయకులు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఇసుకపాయతండాలో ప్రజాపాలనలో ఎంపీడీఓ రేఫిక్ ఉన్నిసా దరఖాస్తులను స్వీరించారు. ఇందులో సర్పంచ్ సుభాష్, ఎంపీఓ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

రామాయంపేట(మెదక్): మండలంలోని ఆర్ వెంకటాపూర్‌లో సర్పంచ్ మహేందర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో మంగళవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 350 మందికి వీటిని పంపిణీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, కొండల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి



నూతన కార్యవర్గ సభ్యులు

వెల్దుర్తి(తూప్రాన్): మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం తనవంతు కృషిచేస్తానని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అచ్చంపేట అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మాసాయిపేట మండలంలోని అచ్చంపేటలో మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దస్తగిరి, కార్యదర్శి ప్రవీణ్, డైరెక్టర్లు అశోక్, ప్రవీణ్, రమేశ్, శ్రీను, శ్రీనివాస్, నర్సింలును ఎన్నుకున్నారు. పాలకవర్గం మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తాం



దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు

టేక్మాల్(మెదక్): గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తామని పాపన్నపేట ఏడీ మోహన్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రం టేక్మాల్తో పాటు తంప్లూర్, దనూర గ్రామాల్లో ప్రజాపాలనలో భాగంగా విద్యుత్ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో టేక్మాల్ ఏఈ ఉదయ్ భాస్కర్, సబ్ ఇంజనీర్ నర్సింలు, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, దానియల్, లైన్‌మెన్ రమేశ్, సిబ్బంది ఉన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి

నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్

నర్సాపూర్: ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఏడు, ఎనిమిది వార్డుల్లో ప్రజాపాలన వార్డుసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని చెప్పారు. ఆయా వార్డుల్లో చేపట్టిన వార్డు సభల్లో ఏడీఈ భాస్కర్‌రెడ్డి, ఆర్ఐ ఫైజల్, మేనేజర్ మధుసూదన్, కౌన్సిలర్లు రుక్కమ్మ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా దరఖాస్తుల స్వీకరణ

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన నిర్వహించారు. బోజ్యా, సితారం, రూప్ల, మల్లుపల్లి పంచాయతీల్లో నిర్వహించిన ప్రజా పాలనలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఉప తహసీల్దార్ షఫీయొద్దీన్, ఆర్ఐ కిషన్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, పలు శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ప్రజాపాలనకు మంచి స్పందన

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రెండు బృందాలుగా ఏర్పడి రోజు నాలుగు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారు. మండల ప్రత్యేక అధికారి విజయ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్‌లు ప్రజాపాలన నిర్వహిస్తున్న గ్రామాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలన్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి అనుమానాలు ఉన్న అధికారులను సంప్రదించి దరఖాస్తులు నింపాలని సూచించారు. ఈనెల 6వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్, ఎంపీఓ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు సత్తెమ్మ, నరసమ్మ, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రామాయంపేట మండలంలో..



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్

రామాయంపేట(మెదక్): రామాయంపేట మండలంలోని సుతారిపల్లి, కిషన్ తండా, పర్వతాపూర్ గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు తీసుకున్నారు.

ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

వెల్దుర్తి(తూప్రాన్): ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలంలోని కుకునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ తులసీరాం, గిర్దవర్ జయభారత్ రెడ్డి, సర్పంచ్ ప్రీతిరెడ్డి, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన.. ప్రజలకు వరం

రేగోడ్(మెదక్): ప్రజాపాలన గ్రామసభలు.. ప్రజలకు వరమని పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, జెడ్పీటీసీ యాదగిరి అన్నారు. మండలంలోని పోచారం, ప్యారారం, గజ్వాడ, దోసపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీపీ సరోజన, డీపీఓ సాయిబాబా, ఎంపీడీఓ సీతారావమ్మ పాల్గొన్నారు.

హవేళీఘణాపూర్(మెదక్): ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మెదక్, హవేళీఘణాపూర్ మండలాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ర్యాలమడుగు, పేరూర్, మంభోజిపల్లి, మాచవరం గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ రమేశ్, ఉప సర్పంచ్, సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్‌చౌదరి పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): బోజ్య తండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



హవేళీఘణాపూర్(మెదక్): దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని రజాక్‌పల్లి, వెంకటాపూర్ (కె) గ్రామాల్లో ఆరు గ్యారెంటీల పథకాలపై ప్రజాపాలన గ్రామసభ ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వర్‌చారి,ఎంపీఓ రాజేందర్, విద్యుత్ అధికారి స్వామి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ధర్మ సునీత, అనిల్ కుమార్, ఉపసర్పంచ్‌లు సత్యనారాయణ గౌడ్, భగీరథ ఏఈ భిక్షపతి, ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి, గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్, శీలాంపల్లి, సోమక్కపేట్, రహీంగూడ తండాల్లో ప్రజాపాలన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కృష్ణయ్య, ఎంపీపీ వినోదరెడ్డి, తహసీల్దార్ ముసాద్దిక్, ఎంపీడీఓ శశిప్రభ, ఏఎస్ఓ వెంకటేశ్, సర్పంచ్‌లు లక్ష్మీరెడ్డి, ప్రవంతి, కవిత, గన్నీబాయి, కార్యదర్శులు కృష్ణ, భూమేశ్, నరేశ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట(మెదక్): ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



రేగోడ్(మెదక్): దరఖాస్తులను స్వీకరిస్తున్న పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్



రామాయంపేట(మెదక్): సుతారిపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉమాదేవి

బిల్లులు వెంటనే విడుదల చేయాలి

చిన్నశంకరంపేట(మెదక్): పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం బిల్లులు వెంటనే చెల్లించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్మికులకు ఆగస్టు 2023 నుంచి నేటి వరకు వివిధ రకాల బిల్స్ రాలేదన్నారు. వంట చేసే కార్మికులు అప్పులు తెచ్చి ఐదు నెలల నుంచి వంటలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే మిడ్ డే మీల్స్ బిల్స్ విడుదల చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో స్కావెంజర్ లేక టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండడం లేదు. అందువల్ల పాఠశాలలోని విద్యార్థులకు అంటువ్యాధులతో ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి స్కావెంజర్స్‌ను త్వరగా నియమించాలని తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్, జహీరుద్దీన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్టీయూ నాయకులు

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, వారి మాయమాటలకు మోసపోకూడదని ఎస్ఐ షేక్ మహబూబ్ అన్నారు. మండలంలోని గౌతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పోలీస్ కళాబృందం మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, షీటీం, రోడ్డు నిబంధనలు, 100 డయల్, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ.. ఎవరైనా బాల్య వివాహాలకు పాటుపడితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలను, బాలికలను వేధితంపులకు గురిచేస్తే షీటీంను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా 18 ఏళ్ల లోపు బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన శిక్షకు గురవుతారన్నారు. టీనేజీ యువత ప్రలోభాలకు లొంగకుండా, అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్‌లు, కళాబృందం సభ్యులు సురేందర్, జనార్దన్, ఇసాక్, విఠల్ పాల్గొన్నారు.

రేషన్ కార్డులకు దరఖాస్తులు అందిస్తాం

చేగుంట(తూప్రాన్): కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను అందిస్తామని ఎంపీడీఓ ఆనందమేరీ అన్నారు. మండలంలోని పోతాన్‌పల్లి గ్రామంలో ప్రజాపాలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆనందమేరి ప్రజలకు ప్రజాపాలన గ్యారెంటీల దరఖాస్తులు పూర్తి చేయాల్సిన పద్ధతులు వివరించారు. ఈనెల 6 లోపు ప్రజాపాలన దరఖాస్తులు పూర్తి చేసి పంచాయతీ కార్యదర్శులకు అందించాలని తెలిపారు. గ్రామస్తులకు సంబంధించిన దరఖాస్తులను ఎంపీడీఓ తీసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోషరెడ్డి, మహమూద్‌అలీ, పంచాయతీ కార్యదర్శి మౌనిక, నాయకులు భూమలింగం, రాంరెడ్డి, శ్రీరాములు, వెంకట్‌రాజు, వార్డుమెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పోతాన్‌పల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ

‘ప్రొటోకాల్ పాటించడం లేదు’

మనోహరాబాద్(తూప్రాన్): ప్రొటోకాల్ పాటించడం లేదని ప్రజాపాలనను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. మండలంలోని రామాయపల్లి ప్రజాపాలనలో ప్రొటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీలు ఎలా వేస్తారని, జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ ఫొటో ఉండాల్సిందేనని మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు రతన్‌లాల్ ఆధ్వర్యంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఫ్లెక్సీలు కట్టామని సభను అడ్డుకోవద్దని అధికారులు వారికి సూచించారు.

నేడు ఎలకుర్తిలో ఉచిత వైద్యశిబిరం

టేక్మాల్(మెదక్): మండలంలోని ఎలకుర్తి గ్రామంలో బుధవారం ఎంఎన్ఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ శ్వేతరెడ్డి మంగళవారం తెలిపారు. వైద్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, స్త్రీల వైద్య విభాగం, చెవి, ముక్కు, గొంతు వంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ల్యాబ్ టెస్టులు, మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు అవసరమగు వారికి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తారన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు విద్యుత్ ఏఈ శ్రీకాంత్ మంగళవారం తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే తెలపాలని సూచించారు.

నేడు అల్లాదుర్గంలో..

అల్లాదుర్గం(మెదక్): విద్యుత్ సమస్యలపై బుధవారం అల్లాదుర్గం గ్రామంలో నిర్వహించే ప్రజాపాలనలో గ్రామంలో దరఖాస్తు చేసుకుంటే పరిష్కరిస్తామని మండల విద్యుత్ ఏఈ శివాజీ మంగళవారం చెప్పారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మెదక్: టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. మెదక్‌లోని టీఎన్‌జీఓ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సంగయ్య మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు మధుసూదన్‌రెడ్డి, హీరాలాల్, సత్యనారాయణ, పద్మ, రాజేంద్రప్రసాద్, సంగీత జిల్లా ఉపాధ్యక్షుడు మొయిజుద్దీన్, రామచంద్రరెడ్డి, గోపాల్, యాదగిరి, విఠల్‌రెడ్డి, జిల్లా నాయకులు విజయకుమార్, జిల్లా కార్యదర్శులు నజిరుద్దీన్, కొమ్మ శ్రీనివాస్, రాజయ్య, సాయిబాబా, సంజీవయ్య, దేవి సింగ్, మండలాల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు, రాధాకృష్ణ, బాల కిష్టయ్య, వెంకటేశం, శ్రీనివాస్, నాగభూషణం, భాష, పోచయ్య, సుందర్ రాజ్ పాల్గొన్నారు.

రోడ్లపై కేజ్‌వీల్స్ నడిపితే కఠిన చర్యలు

వెల్దుర్తి(తూప్రాన్): బీటీ లేదా సీసీ రోడ్లపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ హెచ్చరించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని దామరంచలో సీసీ రోడ్డుపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్ నడిపినందుకు గ్రామానికి చెందిన సైదల్ కిష్టాగౌడ్‌పై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చట్టంపై కేసు నమోదు చేశామన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు. ఎక్కడైనా రోడ్లపై కేజ్‌వీల్స్ నడిపినట్లు ప్రజల దృష్టికి వస్తే వాటిని ఫొటోలు, వీడియోలు తీసి తమకు వాట్సాప్ ద్వారా పంపిస్తే సంబంధిత వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

నేటి నుంచి వికసిత్ భారత్ సమావేశాలు

పెద్దశంకరంపేట(మెదక్): జనవరి మూడు నుంచి 16 వరకు పెద్దశంకరంపేట మండలంలో వికసిత్ భారత్ సమావేశాలు నిర్వహిస్తున్నామని మండల బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దశంకరంపేటలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఎంత వరకు చేరుకున్నాయో తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మిగిలిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమాలకు నోడల్ అధికారులుగా వివిధ బ్యాంకుల మేనేజర్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రావణ్ కుమార్, బుగుడాల కృష్ణ, మంగలి కృష్ణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయోధ్య అక్షింతల ఊరేగింపు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మంగళవారం అంగరంగ వైభవంగా కొనసాగింది. బీసీ కాలనీలోని పంచముఖ హనుమాన్ మందిరం నుంచి గ్రామంలోని హనుమాన్ దేవాలయం వరకు శ్రీరాముని అయోధ్య అక్షింతలను ఊరేగింపుగా భక్తులు తీసుకువెళ్లి గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణశాస్త్రి మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, అయ్యప్ప గురుస్వామి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరుసనాతన ధర్మం కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు వెంకటేశం, వీరమల్లు బాలయ్య, ఏసుగౌడ్, యాదగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరేశ్, మహంకాళి, శ్రీనివాస్, భక్తులు శనగపల్లి తిరుపతి, స్వామి, లక్ష్మి నర్సింలు, చంద్రశేఖర్, రాజిరెడ్డి, వెల్దుర్తి వెంకటేశ్‌గౌడ్, బాబు, మహేశ్, కృష్ణారెడ్డి, రాజు, ప్రణయ్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని రాంపూర్‌లో సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఆలయంలో అయోధ్య అక్షింతలకు పూజలు చేసి ఇంటింటికీ అందించారు. కార్యక్రమంలో నాయకులు సాయి, వార్డు మెంబర్లు, భక్తులు పాల్గొన్నారు.



నిజాంపేటలో అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశాల ఊరేగింపు

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో రామమందిర అక్షింతల ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామంలో అక్షింతలు ఊరేగించి ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, నాయకులు రాజేశ్వర్‌గుప్తా, విశాక్షప్ప, మలన్న, బాలరాజు ఉన్నారు.

ఇంటింటికీ అక్షింతలు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని బీమ్ రావుపల్లి గ్రామంలో ఇంటింటికీ అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అందించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో బీమ్‌రావుపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి అక్షింతలు, అయోధ్య రామ మందిర పత్రికను అందించారు. కార్యక్రమంలో బీమ్‌రావుపల్లి గ్రామ వార్డు సభ్యులు భూషణం, కాపు శ్రీనివాస్, నాగులు, సురేష్, దశరథం, రాములు తదితరులు ఉన్నారు.



చిన్నశంకరంపేట(మెదక్): భీమ్‌రావుపల్లిలో అక్షింతల ఊరేగింపు



పాపన్నపేట(మెదక్): రామమందిర అక్షింతలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

పెట్రోల్ బంకుల వద్ద బారులు



మండలంలోని పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ కోసం డబ్బాలతో రైతులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు గవ్వలపల్లి, నార్సింగ్ మండల కేంద్రాల్లోని పెట్రోల్ బంకుల వద్ద మంగళవారం వాహనదారులు బారులు తీరారు. నార్సింగిలోని కొన్ని పెట్రోల్ బంకులు నో స్టాక్ బోర్డులు పెట్టాయి. మండలంలోని గవ్వలపల్లి పెట్రోల్ బంకు వద్ద రైతులు డిజిల్ కోసం క్యాన్లను క్యూలైన్‌లో పెట్టారు.

కొల్చారం(నర్సాపూర్): పెట్రోల్ పంపుల్లో డీజిల్, పెట్రోల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మండలంలో యాసంగి సీజన్ పనులు మొదలవడంతో రైతులు ట్రాక్టర్లను నడిపించేందుకు డిజిల్ కోసం కాలి డబ్బాలు తీసుకొని పెట్రోల్ బంకుల వైపు పరుగులు తీశారు.



చిన్నశంకరంపేట(మెదక్): గవ్వలపల్లి పెట్రోల్ బంకు వద్ద క్యాన్లతో రైతులు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మంగళవారం ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. ఉజ్వల గ్యాస్, కిసాన్ సమ్మన్ నిధి, ఆయుష్మాన్ భారత్, కిసాన్ క్రెడిట్ కార్డ్, జన దాన్ ఖాతాలు, బీమా పథకాలు, ఉపాధి హామీ, బేటి బచావో బేటి పడావో, పోషణ అభియాన్, జన ఔషధీ పథకాలు కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి విజయ్, ఏఈఓ మౌనిక, వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ ఆఫీసర్ యాదగిరి, బ్యాంకు, పోస్టల్ అధికారులు, ఈఓ సంతోష్ కుమార్, ఐసీడీఎస్ కార్యకర్తలు మాలతి, నాగరాజు, నాగమణి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల, బీజేపీ నాయకులు యాచం వెంకన్న, మేడి శ్రీనివాస్, ప్రజలు శాంతారామ్, కిష్టయ్య, దత్తు, సత్యనారాయణ, సుగ్రీవుడు సంతోష్, సాగర్ పాల్గొన్నారు.



కేంద్ర పథకాలను వివరిస్తున్న అధికారులు

నేడు శివ్వంపేటలో ఎమ్మెల్యే పర్యటన

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్ తెలిపారు. మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించడంతో పాటు గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొంటారని చెప్పారు.